# వాసవి జాగృతి ఇంటర్నేషనల్®

ISO 9001:2015 Certified Service Organization
రిజిస్టర్డ్ నెం. 113/2024




An. Vasavi Jagruti*VJF
డా. తిరివీధి వేణుగోపాల్
వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ అధ్యక్షులు

# వార్తా వాహిని


సంపుటి:3 సంచిక:26 జూన్ - 2026




పిడుగురాళ్లలో స్టార్ ప్రోగ్రాం

- VJI డిస్ట్రిక్ట్ V001J Summer Butter Milk Camp అవార్డ్స్.
- VJI డిస్ట్రిక్ట్ V004J త్రినేత్ర 1st కాబినెట్ వేదిక.
- VJI క్లబ్ గుడివాడ ZC స్నేహపూర్వక పర్యటన.
- VJI వాసవి జాగృతి క్లబ్ అమలాపురం డిప్యూటీ గవర్నర్ పర్యటన.
- VJI క్లబ్ శ్రీవరలక్ష్మి ZC స్నేహపూర్వక పర్యటన.
- గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమాలు.
- డిస్ట్రిక్ట్ V004J ఫాదర్స్ డే వేడుకలు.
- బెంగుళూరు నూతన క్లబ్ ఆవిష్కరణ.
- VJC సైబరాబాద్, వనితా అన్నపూర్ణ, శ్రీ సీతారామం నూతన క్లబ్స్ ఆవిష్కరణ.



డిస్ట్రిక్ట్ V001J
**SUMMER BUTTER MILK CAMP**





## అడ్రస్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్, 17-175, ఇంద్రప్రస్థ, ఏలూరు.

📞 9281044599, 9281144599 & 8179144599

# శ్రీ వాసవీ ప్రార్థనా గీతం

ఓ జగజ్జననీ, శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ
వాహినీ, ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ,
జన జాగృతి చేయనీ...॥ ఓ జగజ్జననీ॥
సమైక్యతే బంధంగా, సేవే పరమావధిగా,
సుఖ, శాంతులు ఇలలో కలకాలం విలసిల్లగా...
మానవతా, సహకారం, దాతృత్వం, చేయూతలు
నరనరాన ప్రవహించి... జగతి ప్రగతి వికసించగా
నీవే ఆలంబనగా, నీ నామమే స్ఫూర్తికాగా,
శంఖమూది ప్రపంచ జాగృతి స్వరమే పలికించగా...
ఓ జగజ్జననీ శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ
వాహినీ, ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ...

రచన: "కవిరత్న" డా॥చింతల శ్రీనివాస్

# ప్రతిజ్ఞ

విశ్వమాత శ్రీ వాసవి అమ్మవారి బిడ్డలమైన మేము నిస్వార్థ చింతనతో, నిష్పక్షపాతంగా సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తూ కులాలతో, మతాలతో, ప్రాంతాలతో, వర్గాలతో సంబంధం లేకుండా అందరికీ సేవలు అందిస్తూ స్నేహ, సేవ భావాలను పెంపొందిస్తూ ఉత్తమ నాయకులుగా ఆదర్శంగా నిలుస్తామని ఆర్యవైశ్య జాతి ఐక్యతా విలువలను జాగృత పరుస్తూ నా కుటుంబంతో కలిసి సానుకూల భావాలతో కృషి చేస్తానని నా మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను.

జైవాసవి...

రచన : An.నారాయణం తులసి స్వప్న

**వాసవి గాయత్రి మంత్రం**

ఓం వాసవాంబాయ విద్మహే:
కుసుమ పుత్రైశ్చ ధీమహి:
తన్నో వాసవి ప్రచోదయాత్

**వాసవి మూల మంత్రం**

ఓమ్ హ్రీమ్ శ్రీమ్ క్లీమ్ ఐమ్ గ్లామ్
వమ్ వాసవి కన్యకే మహ్యం
సర్వ సౌభాగ్యం వాసవి దేవ్యై నమః

# VJI HEAD BOARD



**An. Vasavi Jagruti *VJF**
Dr. Tiriveedi Venugopal
International Founder President



**An. Golden *VJF**
Nagasuri Murali Mohan Rao
International Executive Vice President



**An. Silver *VJF**
Addagalla Suneetha Devi
INTERNATIONAL SECRETARY



**An. Silver *VJF**
Gunda Naga Supraja
INTERNATIONAL TREASURER

# VJI CHAIRMEN



**An. VJF* Gudipati Ramesh Babu**
Chairman for Membershipgrowth



**An. Chekka Prakash**
Chairman for VJF



**An. GG Jagadeesh Kumar**
Chairman for $V^3$



**An. Sure Chenchaiah**
Chairman for Sahakari



**An. Tummala Sai Nagabushanam**
Chairman for Trainings



**An. Amara Venkata Subbarao**
Chairman for Jawaans



**An. Dasa R. Sandesh**
Chairman for kalyanamasthu



**An. Kota Suresh Babu**
Chairman for Awards

# VJI GOVERNORS



An. Golden *VJF
Pottimutyapu Prabhakar Rao
**District V001J**



An. Srikakulapu Kali Krishna
**District V002J**



An. Sreenadhu Venkata Madhava
**District V003J**



An. Badam N. V. Kamala Sri
**District V004J**



An. Sadu V. Praveen Kumar
**District V005J**



An. VJF*
S. V Subramanyam
**District V006J**



An. Ranga Ratnasri
**District V007J**



An. Nagumalli Rajarao
**District V008J**



An. Grandhe Kanakaraj Manohar
**District V009J**

# CALENDAR OF EVENTS 2026-2027

| | | | | |
|---|---|---|---|---|
| April 1st 2026 | - | Wednesday | - | Summer Water Camps |
| April 23rd 2026 | - | Thursday | - | INP Marriage Day |
| April 26th 2026 | - | Sunday | - | Ammavari Jayanthi |
| June 21st 2026 | - | Sunday | - | Yoga Day |
| July 14th 2026 | - | Tuesday | - | Business Day |
| August 2nd 2026 | - | 1st Sunday | - | Friendship Day |
| August 15th 2026 | - | Saturday | - | Independence Day |
| September 5th 2026 | - | Saturday | - | Teacher's Day |
| October 2nd 2026 | - | Friday | - | Gandhiji Jayanthi |
| November 22nd 2026 | - | Sunday | - | Founder's Birthday |
| December 15th 2026 | - | Tuesday | - | Potti Sriramulu Vardhanti |
| January 3rd & 10th 2027 | - | Sunday | - | Rangoli Competition |
| January 26th 2027 | - | Tuesday | - | Republic Day |
| January 30th 2027 | - | Monday | - | Gandhiji Vardhanti |
| February 8th 2027 | - | Monday | - | Atmarpana Dinotsavam |
| March 6th 2027 | - | Saturday | - | Maha Sivaratri |
| March 8th 2027 | - | Monday | - | Women's Day |
| March 16th 2027 | - | Tuesday | - | Potti Sriramulu Jayanthi |
| April 7th 2027 | - | Wednesday | - | Ugadi -VJI Formation Day |

# VJI COACHES



An. VJF*
Swapna Potta



An. Thanguturu Sruthi



An. Narayanam Thulasi



An. Ratnasri Ranga



An. VJF*
Nadella Sreenivasulu



An. Grandhi Gangadhara Praveen



An. Sanchitha Annavarapu



An. Maddi Jagan Mohan

# VJI TRAINERS



An. N.R.C.S Nageswara Rao (Naresh)



An. Vutukuri Kiran Kumar



An. N. Mohankumar



An. Sadu V. Praveen Kumar



An. Revathi Gudiguntla



An. Ranga Chandra Sekhar



An. K. Gouri Shanker



An. Kolla Santhi



An. Dr. P. Vasavi Devi



An. Silver *VJF Gunda Naga Supraja



An. Donthu Naresh



An. Silver *VJF Addagalla Suneetha Devi



An. Badam N. V. Kamala Sri



An. Addagalla Veve Gupta



An.Vusirikala Sri Varshini

# VJI STAFF



An. అడ్డగిరి సౌజన్య
VJI అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్
9281144599



ఏలేశ్వరపు విష్ణుప్రియాంక
మెంబర్షిప్ & ట్రేడ్ రిజిస్ట్రేషన్స్
9281044599



యడవల్లి ద్వారక
క్లబ్ సప్లయిస్
8179144599



గరిసేపల్లి శివరామ్
సోషల్ మీడియా
8179144599




## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని సేవా కార్యక్రమాలు




## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లో సభ్యత్వం ద్వారా కలిగే లాభాలు

## డిస్ట్రిక్ట్ V001J
## Summer Butter Milk Camp అవార్డ్స్






వాసవి జాగృతి ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ V001J వారి ఆధ్వర్యంలో గవర్నర్ An. గోల్డెన్ *VJF పొట్టిముత్యపు ప్రభాకరరావు అధ్యక్షతన Summer Butter Milk Camp నిర్వహించిన క్లబ్బులకు అవార్డ్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ V001J లో ఉన్నటువంటి అన్ని క్లబ్బుల PST లు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్, ఐసీసీ ఆఫీసర్స్ మరియు జాగృతి సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.








# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## వాసవి జాగృతి క్లబ్ అమలాపురం డిప్యూటీ గవర్నర్ పర్యటన








వాసవి జాగృతి క్లబ్ అమలాపురం
క్లబ్ ప్రెసిడెంట్ An. పసలపూడి సతీష్, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి డిప్యూటీ గవర్నర్ విజిట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ An.G. కిరణ్ పాల్గొన్నారు. DG పర్యటనలో భాగంగా క్లబ్ ప్రెసిడెంట్ An. P. సతీష్ తండ్రి గారిది 8 వ వర్ధంతిని పురస్కరించుకొని అనంతరం సేవా కార్యక్రమంలో భాగంగా శ్రీహరి మన వికాస్ కేంద్రానికి క్లీనింగ్ సామాగ్రి, శ్రీ వాసవి అమ్మవారి గోశాలకు తౌడు బస్తా, నిత్యవసర సరుకులు పంపిణీ, 26 కేజీల బియ్యం బస్తా పంపిణీ, S.K ఓల్డ్ ఏజ్ హోమ్ కు క్లీనింగ్ సామాగ్రిమరియు మెడికల్ కిట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీసీ ఆఫీసర్ An. N. నరేష్ మరియు జాగృతి సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.








# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## డిస్ట్రిక్ట్ V004J త్రినేత్ర 1st కాబినెట్ వేదిక













వాసవి జాగృతి ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ V004J వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా త్రినేత్ర 1st క్యాబినెట్ వేదిక కార్యక్రమం 07/06/2026 ఆదివారం దాబా గార్డెన్స్ విశాఖపట్నం నందు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మరియు క్లబ్ PST ల ప్రమాణ స్వీకారాలు,1st క్యాబినెట్ మీటింగ్ మరియు 1 ఇయర్ సెలబ్రేషన్ ఆఫ్ డిస్ట్రిక్ట్ V004J కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన ఇంటర్నేషనల్ సెక్రటరీ An. సిల్వర్ *VJF A. సునీతాదేవి, గవర్నర్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్, ఐసీసీ ఆఫీసర్స్, మరియు జాగృతి సభ్యులు పాల్గొని దిగ్విజయం చేశారు.







# వాసవి జాగృతి క్లబ్ గుడివాడ
# జోన్ చైర్ పర్సన్ స్నేహపూర్వక పర్యటన





వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారు జోన్ చైర్ పర్సన్ An. Ch. లోకనాధ్ స్నేహ పూర్వక పర్యటన క్లబ్ ప్రెసిడెంట్ An. S.V ప్రసాద్, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి 14/06/2026 ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు నిర్వహించారు.









ఈ కార్యక్రమంలో గోపూజ, వాసవి అమ్మవారికి పూజా, 10వ తరగతిలో 590 పైబడి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కార అవార్డులు బహుకరణ మరియు సత్కారం, దుప్పట్ల పంపిణీ, బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించుకున్నారు.

# వాసవి జాగృతి క్లబ్ శ్రీవరలక్ష్మి
# జోన్ చైర్ పర్సన్ స్నేహపూర్వక పర్యటన






వాసవి జాగృతి క్లబ్ శ్రీవరలక్ష్మి వారు జోన్ చైర్ పర్సన్ An. An. V. కనకరత్నం స్నేహ పూర్వక పర్యటన క్లబ్ ప్రెసిడెంట్ An. K.N వెంకటలక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి 16/06/2026 మంగళవారం గొల్లపూడి గంగానమ్మ గుడి నందు నిర్వహించారు.













ఈ కార్యక్రమంలో గోపూజ గో సేవ, బియ్యం వితరణ, చీరలు పంపిణీ, అరటి పండ్లు పంపిణీ, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించుకున్నారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్®

## డిస్ట్రిక్ట్ V004J ఫాదర్స్ డే వేడుకలు



వాసవి జాగృతి ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ V004J వారి ఆధ్వర్యంలో ఫాదర్స్ డే సందర్భంగా అంగరంగ వైభవంగా నాన్నకు ప్రేమతో కార్యక్రమాన్ని 21/06/2026 ఆదివారం శ్రీ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం నందు నిర్వహించారు.

















ఈ కార్యక్రమంలో ఫాదర్స్ డే స్పెషల్ డాన్స్, హౌసీ గేమ్స్, ఆటపాటలతో గేమ్ షో, స్పెషల్ గిఫ్ట్స్, మరియు ఫాదర్స్ డే సెలబ్రేషన్స్ వంటివి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన ఇంటర్నేషనల్ సెక్రటరీ An. సిల్వర్ *VJF A. సునీతాదేవి, గవర్నర్, An. B.N.V కమలశ్రీ, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్, ఐసీసీ ఆఫీసర్స్, అన్ని క్లబ్స్ PST లు మరియు జాగృతి సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## పిడుగురాళ్ల లో స్టార్ ప్రోగ్రాం






పిడుగురాళ్ల ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ అధ్యక్షులు An. వాసవి జాగృతి *VJF తిరివీధి వేణుగోపాల్ పైలెట్ ఫ్యాకల్టీగా 400+ సభ్యులతో బంధం, అనుబంధం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతమైన వ్యక్తిత్వం, కుటుంబం పట్ల బాధ్యత, మానవతా సంబంధాలు, వ్యాపార అభివృద్ధి, భార్యాభర్తల అన్యోన్యత, తల్లిదండ్రుల ప్రాముఖ్యత మరియు ఆర్యవైశ్యుల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 40 నూతన శాశ్వత సభ్యులను చేర్పించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రైనింగ్ కమిటీ చైర్మన్ An. T. సాయి నాగభూషణం, డిస్ట్రిక్ట్ V007J గవర్నర్ An. R. రత్నశ్రీ, ఐసీసీ ఆఫీసర్స్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్, పిడుగురాళ్ల ఆర్యవైశ్య సంఘం పెద్దలు మరియు సభ్యులు పాల్గొన్నారు.







# REGISTRATIONS & PERMISSIONS













ISO International Organization for Standardization

NITI Aayog

DARPAN

MH/2019/0245354

e-ANUDAAN
MINISTRY OF SOCIAL JUSTICE & EMPOWERMENT
GOVT OF INDIA

**All birds find shelter during a rain. But eagle avoids rain by flying above the clouds. Problems are common, but attitude makes the difference.**

**-A.P.J. Abdul Kalam**

# బెంగుళూరు నూతన క్లబ్ ఆవిష్కరణ





వాసవి జాగృతి క్లబ్ బెంగుళూరు నూతన క్లబ్ 17/06/2026 న ఆవిష్కరించారు. ముఖ్య అతిధిగా మన ఇంటర్నేషనల్ అధ్యక్షులు An. వాసవి జాగృతి *VJF డా. తిరివీధి వేణుగోపాల్ గారి పాల్గొన్నారు.





గౌరవ అతిథిగా కర్ణాటక MLC లెజిస్లేటివ్ కౌన్సిల్ Dr. T.A. శరవణ గారు, గెస్ట్స్ ఆఫ్ హానర్స్ గా Intl చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్An.4*VJF డా. S. చంద్రశేఖర్ గుప్తా, అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ An. M. విజయ్ కుమార్, Sn. వైస్ ప్రెసిడెంట్ An. S. ఝాన్సీ రాణి అతిథులుగా నూతన క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారాలు ముఖ్య అతిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.








వాసవి జాగృతి క్లబ్ బెంగుళూరు అధ్యక్షులుగా An. M.V గోకుల చలపతి, కార్యదర్శిగా An. వాణి విశ్వనాథ్ , కోశాధికారిగా An. పద్మ శ్రీనాథ్ మరియు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించుకున్నారు.

# VJC సైబరాబాద్, వనితా అన్నపూర్ణ, శ్రీ సీతారామం నూతన క్లబ్స్ ఆవిష్కరణ.





వాసవి జాగృతి క్లబ్స్ సైబరాబాద్, వనితా అన్నపూర్ణ, శ్రీ సీతారామం 3 నూతన క్లబ్ ఆవిష్కరణ 20/06/2026 న ముఖ్య అతిధిగా మన ఇంటర్నేషనల్ అధ్యక్షులు An. వాసవి జాగృతి *VJF డా. తిరివీధి వేణుగోపాల్ పాల్గొన్నారు. క్లబ్ ఇన్స్టలేషన్ ఆఫీసర్ గా డిస్ట్రిక్ట్ V001J గవర్నర్ An. గోల్డెన్ *VJF P. ప్రభాకరరావు పాల్గొన్నారు.









గౌరవ అతిథిలుగా ఐసీసీ ఆఫీసర్స్ An. G. రమేష్ బాబు, An. V. శిల్పా గుప్తా, డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ An. D.N మల్లేశ్వరరావు, ZC An. సిల్వర్ *VJF T. రాధా గుప్తా నూతన క్లబ్స్ కార్యవర్గ ప్రమాణ స్వీకారాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించుకున్నారు.







## డిస్ట్రిక్ట్ V001J సేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ పిత్రుదేవోభవ క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ J. నాగేశ్వరావు మరియు వారి కుమార్తె వాసవి కలిసి గో సేవలో భాగంగా గోవులకు బెల్లం మరియు దాణా పెట్టారు.




VJI డిస్ట్రిక్ట్ V001J ZC An. సిల్వర్ *VJF T. రాధా గుప్తా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రభు పాద టౌన్ షిప్ వద్ద భవన నిర్మాణ కార్మికుల పిల్లలచే యోగ కార్యక్రమం నిర్వహించి అనంతరం పిత్రు దినోత్సవము సందర్భంగా శీతల పానీయాలను అందజేశారు.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. D.V.N జ్యోతి మరియు సభ్యులు కలిసి భవన నిర్మాణ కార్మికులకు భోజనమును పంపిణీ చేశారు. దాత An. దుగ్గి కారుణ్య తేజ్.





వాసవి జాగృతి ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ V001J ZC An. సిల్వర్ *VJFT. రాధా గుప్తా ఉపాధ్యాయురాలికి నోట్ బుక్స్ మరియు చాక్ పీస్ లను అందజేశారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్®

## డిస్ట్రిక్ట్ V001J సేవా కార్యక్రమాలు




వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ క్లబ్ ప్రెసిడెంట్ An. పులికొండ హనుమంతరావు సెక్రటరీ, ట్రెజరర్ మరియు క్లబ్ సభ్యులతో కలిసి జనరల్ బాడీ సమావేశం నిర్వహించుకున్నారు.





వాసవి జాగృతి క్లబ్ పితృదేవోభవ క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ J. నాగేశ్వరావు దంపతులు పెళ్లిరోజు సందర్భంగా దైవదర్శనం చేసుకుని అనంతరం గో సేవ చేశారు.





వాసవి జాగృతి ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ V001J ZC An. సిల్వర్ *VJF T. రాధా గుప్తా హైదరాబాద్ కొండాపూర్ ప్రభు పాదా టౌన్ షిప్ వద్ద మహిళా కార్మికులకు మరియు పిల్లలకు నూతన వస్త్రాలను అందజేశారు.

## డిస్ట్రిక్ట్ V004J సేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ V004J వారి ఆధ్వర్యంలో మన ఇంటర్నేషనల్ సెక్రటరీ An. సిల్వర్ *VJF A. సునీతాదేవి, గవర్నర్ An. B.N.V కమలశ్రీ, ఐసీసీ ఆఫీసర్స్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ మరియు జాగృతి సభ్యులు కలిసి వినోదం లో భాగంగా విశాఖపట్నం మిరాజ్ థియేటర్ నందు పెద్ది సినిమాను వీక్షించారు. అనంతరం DG An. తులసి రాంప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా వేడుకలు నిర్వహించారు.

## డిస్ట్రిక్ట్ V007J సేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ గర్తపురి క్వీన్స్ క్లబ్ ప్రెసిడెంట్ An. గ్రంధి సురేఖ, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి పాత గుంటూరు అంకమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక ప్రసాద సమర్పణ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ V007J గవర్నర్ An. R. రత్నశ్రీ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్®

## డిస్ట్రిక్ట్ V006J సేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ నవనంది క్లబ్ ప్రెసిడెంట్ An. మల్లెల సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమం నందు వృద్ధులకు మామిడి పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లె క్లబ్ ప్రెసిడెంట్ An. వేముల శోభాదేవి, క్లబ్ సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి అధిక జ్యేష్ట మాసం సందర్భంగా శ్రీ వాసవి అమ్మవారి ఆలయం నందు 33 రకాల నైవేద్యాలను సమర్పించి అనంతరం పలు పారాయణాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ An. VJF* S. సుబ్రహ్మణ్యం, VJI సర్టిఫైడ్ ట్రైనర్ An. వాసవి దేవి మరియు సభ్యులు పాల్గొన్నారు.




వాసవి జాగృతి క్లబ్ నవనంది క్లబ్ ప్రెసిడెంట్ An. మల్లెల సత్యనారాయణ, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ An. Y. మురళీమోహన్, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి An. కర్నాటి రంగయ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శ్రీ వాసవి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

## డిస్ట్రిక్ట్ V006J సేవా కార్యక్రమాలు



వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లె మన ఇంటర్నేషనల్ ట్రెజరర్ An. సిల్వర్ *VJF గుండా నాగ సుప్రజ, యోగా గురువు సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షతన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ V006J గవర్నర్ An. VJF* S. సుబ్రమణ్యం మరియు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.







వాసవి జాగృతి క్లబ్ నవనంది క్లబ్ ప్రెసిడెంట్ An. మల్లెల సత్యనారాయణ, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ యోగ గురూజీ కండే ఆనంద్ గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ An. B. శ్యాంసుందర్ గుప్తా, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ మరియు జాగృతి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం క్లబ్ ప్రెసిడెంట్ An. M. సత్యనారాయణ వివాహ వార్షికోత్సవ సందర్భంగా క్లబ్ సభ్యుల సమక్షంలో వేడుకలు నిర్వహించారు.





## డిస్ట్రిక్ట్ V009J సేవా కార్యక్రమాలు







వాసవి జాగృతి క్లబ్ పుంగనూరు క్లబ్ ప్రెసిడెంట్ An. బైసాని బాబురావు మరియు సభ్యులు కలిసి చిత్తూరు శ్రీ వారాహి అమ్మవారి ఆలయం నందు పూజలు నిర్వహించి అనంతరం గో సేవ చేసుకున్నారు.



వాసవి జాగృతి క్లబ్ చిత్తూరు గోల్డ్ క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కూరపాటి శ్రీకృష్ణ మరియు సభ్యులు కలిసి చిత్తూరు గవర్నర్ An. G.K మనోహర్ ఆఫీస్ నందు మీటింగ్ ను ఏర్పరచుకున్నారు.

## చీమలతో సమస్యా..?

**వర్షాల వల్ల ఇంట్లోకి వచ్చే చీమలను నిలువరించే చిట్కాలివే..**

- చీమలు ఇంట్లోకి వచ్చే దారిలో కొద్దిగా నిమ్మరసం చల్లితే ప్రయోజనం ఉంటుంది. నిమ్మరసం కలిపిన  నీటితో ఇల్లు తుడిచినా మంచిదే.
- స్ప్రే బాటిల్లో సగానికి పైగా నీటిని తీసుకుని రెండు చెంచాల వైట్ వెనిగర్ వేసి బాగా కలిపి ఇంట్లో అక్కడక్కడా స్ప్రే చేస్తే చీమలు లోనికి రావు.
- దాల్చిన చెక్క పొడి లేదా మిరియాల పొడిని వంటగది మూలల్లో చల్లితే మంచి ఫలితం కనిపిస్తుంది.
- చీమలు చేరే ప్రదేశాల్లో కొన్ని పుదీనా ఆకులు ఉంచితే సమస్య తీరుతుంది. ఇంట్లో మింట్ ఆయిల్ లేదా టీ ట్రీ ఆయిల్ ను స్ప్రే చేసినా ఫలితం ఉంటుంది.
- ఇంట్లో ప్రతి గది మూలల్లో కొన్ని కర్పూరం బిళ్లలు ఉంచితే వాటి ఘాటుకి చీమలు లోపలికి రావు.
- ఇంట్లో ఉండే ఇండోర్ ప్లాంట్స్ కుండీల దగ్గర చీమలు ఎక్కువగా చేరుతుం టాయి. ఈ కుండీల్లో వాడేసిన నిమ్మ తొక్కలు లేదా కొద్దిగా కాఫీ పొడి ఉంచితే ప్రయోజనకరంగా ఉంటుంది.
- చీమలు ఇంట్లోకి బారులు కట్టినప్పుడు వాటిపై కొద్దిగా పసుపు చల్లితే వెంటనే అవి బయటికి వెళ్లిపోతాయి.

## బ్యాక్ టు స్కూల్' సీజన్ అనేది పేరెంట్స్ కు నిజంగా ఓ పరీక్షా సమయమే. పాఠశాలలు తెరిచిన వేళ...పనికొచ్చే పేరెంటింగ్ టిప్స్...



- జూన్ నెల మొదలయ్యిందంటే చాలు...స్కూళ్లు తెరవగానే ఒక్కసారిగా ఉదయం 6 గంటలకే నిద్ర లేవడం, చకచకా తయారై, స్కూల్ బస్ అందుకోవడం వారికి కష్టమైపోతుంటుంది. ముఖ్యంగా తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగులే అయితే.. అలాంటి ఇళ్లలో ఉదయం పూట టిఫిన్, వంట చేయడం, లంచ్ బాక్సులు సిద్ధం చేయడం, చిన్నారులను సకాలంలో రెడీ చేసి పంపేసి, ఆలస్యమవకుండా ఆఫీసులకు పరుగెత్తడం- ఇలాంటి సవాలక్ష సమస్యలతో ముఖ్యంగా తల్లులు సతమతమవుతుంటారు.
- చిన్నపిల్లలైనా, పెద్దవారైనా తగినంత నిద్రపోతే పొద్దున్నే లేవడం కష్టం అనిపించదు. అందుకే స్కూళ్లు మొదలవుతున్నాయంటే ప్రతీరోజూ పడుకునే సమయాన్నీ, నిద్ర లేచే సమయాన్ని 15 నిమిషాల చొప్పున ముందుకు జరుపుతుండాలి. క్రమక్రమంగా ఇలా చేస్తే వారం రోజుల్లో సమయం నియంత్రణలోకి వస్తుంది.
- పిల్లలు స్కూలుకు వెళ్లే తేదీలు ముందుగానే తెలుసు కాబట్టి... అదే రోజు కాకుండా... వారం ముందు నుంచే యూనిఫామ్లు ఇస్త్రీ చేసి ఉంచడం, బ్యాగుల్లో పిల్లలు అన్నీ సర్దుకునేలా ప్రోత్సహించడం... ఇలాంటి ముందస్తు ప్రణాళికను మెల్లిగా పిల్లలకు అలవాటు చేయాలి. తల్లిదండ్రులు కూడా. చేసుకోవాలి. మరుసటి రోజు లంచ్ బాక్స్ లో ఏముండాలో రాత్రే ఆలోచించి, అవసరమైనవి సిద్ధం చేసుకుంటే... ఉదయం పూట ఒత్తిడి 50 శాతం తగ్గిపోతుంది.
- విద్యా సంవత్సరం ఆరంభంలో ట్యూషన్ ఫీజు మాత్రమే కాకుండా.. డొనేషన్లు, రీ అడ్మిషన్ ఫీజు, డిజిటల్ తరగతుల ఫీజు పేరిట భారం మోపుతున్నారు. పైగా ఏటా పుస్తకాలూ, యూనిఫామ్లూ, రవాణా ఖర్చులు పెరుగుతున్నాయి. అందుకే విద్యా మార్గదర్శకాలపై పేరెంట్స్ ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవాలి.
- అందుకే ముఖ్యమైన ఖర్చుల కోసం ముందస్తుగానే బడ్జెట్ రూపొందించుకోవడం అవసరం అంటున్నారు ఆర్థిక నిపుణులు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్®

## వాసవి జాగృతి క్లబ్ బెజవాడ ఆర్యన్స్ గో సేవా కార్యక్రమాలు









**వా**సవి జాగృతి క్లబ్ బెజవాడ ఆర్యన్స్ వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ An. కొల్లిపర సురేష్ కుమార్, సెక్రటరీ,ట్రెజరర్ వారి టీం మరియు క్లబ్ సభ్యులు కలిసి గో సేవలో భాగంగా గోవులకు దాణ, కూరగాయలు, ఆకుకూరలు మరియు బెల్లం పెట్టారు. ఈ కార్యక్రమాలకు దాతలుగా సహకరించినటువంటి సభ్యులకు మరియు మిత్రులకు క్లబ్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో డిస్ట్రిక్ట్ V001J క్యాబినెట్ సెక్రటరీ An. V. ప్రశాంత్ కుమార్, జాగృతి సభ్యులు పాల్గొన్నారు.





## వాసవి జాగృతి క్లబ్ బెజవాడ ఆర్యన్స్ గో సేవా కార్యక్రమాలు














# వాసవి జాగృతి క్లబ్ బెజవాడ ఆర్యన్స్ గో సేవా కార్యక్రమాలు













## వాసవి జాగృతి క్లబ్ బెజవాడ ఆర్యన్స్ మజ్జిగ పంపిణీలు








**వా**సవి జాగృతి క్లబ్ బెజవాడ ఆర్యన్స్ వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ An. కొల్లిపర సురేష్ కుమార్ వారి టీం మరియు క్లబ్ సభ్యులు కలిసి వేసవికాలం ఎండ తీవ్రత దృష్ట్యా ప్రతిరోజు బాటసారులకు మజ్జిగ, సబ్జా వాటర్ మరియు సుగంధి షోడ, పుచ్చకాయ మరియు కర్బూజ ముక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలకు దాతలుగా సహకరించినటువంటి సభ్యులకు మరియు మిత్రులకు క్లబ్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో డిస్ట్రిక్ట్ V001J క్యాబినెట్ సెక్రటరీ An. V. ప్రశాంత్ కుమార్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్, ఐసీసీ ఆఫీసర్స్, జాగృతి సభ్యులు పాల్గొన్నారు.




# వాసవి జాగృతి క్లబ్ బెజవాడ ఆర్యన్స్ మజ్జిగ పంపిణీలు
























# వాసవి జాగృతి ఇంటర్నేషనల్®

## వాసవి జాగృతి క్లబ్ బెజవాడ ఆర్యన్స్ సేవా కార్యక్రమాలు







వాసవి జాగృతి క్లబ్ బెజవాడ ఆర్యన్స్ వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ An. K. సురేష్ కుమార్, సెక్రటరీ,ట్రెజరర్ వారి టీం మరియు క్లబ్ సభ్యులు కలిసి శ్రీమతి Ch. శైలజ గారి పుట్టినరోజు సందర్భంగా శబరి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు పుచ్చకాయ ముక్కలను అందజేశారు. దాత చిట్లూరి విశ్వనాథ్ ఆంజనేయులు దంపతులు. అనంతరం అన్నార్థులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. దాత An. సామ శ్రీనివాసరావు. శ్రీ అభయ విఘ్నేశ్వరాలయం నందు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.






మాతృదేవోభవ సేవా సంస్థ వృద్ధుల ఆశ్రమం నందు వృద్ధులకు నిత్యవసర సరుకులను అందజేశారు. అనంతరం An. S. గోపాలకృష్ణమూర్తి ఇంటి పక్కన నివసించే చెయ్యి ఫ్యాక్చర్ అయిన బేబీ గారికి నిత్యవసర సరుకులు మరియు రూ.500/- ను అందజేశారు.





క్లబ్ సెక్రటరీ An. S. గోపాలకృష్ణమూర్తి మనవరాలు కుందనశ్రీ పుట్టినరోజు సందర్భంగా అన్నార్తులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు.

## వాసవి జాగృతి క్లబ్ బెజవాడ ఆర్యన్స్ సేవా కార్యక్రమాలు





క్లబ్ ప్రెసిడెంట్ An. K. సురేష్ కుమార్, సెక్రటరీ,ట్రెజరర్ వారి టీం మరియు క్లబ్ సభ్యులు కలిసి శబరి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అల్పాహారమును ఏర్పాటు చేశారు





క్లబ్ ప్రెసిడెంట్ An. K. సురేష్ కుమార్, సెక్రటరీ,ట్రెజరర్ వారి టీం మరియు క్లబ్ సభ్యులు కలిసి రైల్వే స్టేషన్ నందు అన్నార్తులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. దాత తాతా శివప్రసాద్ గారు & దాత శ్రీ కొల్లిపర శివప్రసాద్ గారు.





శ్రీకృష్ణుని ఆలయం నందు ప్రసాద సేవలో భాగంగా పంతులు గారికి అటుకులను సమర్పించారు. అనంతరం వన్ టౌన్ విజయేశ్వర స్వామి ఆలయం నందు పంతులు గారికి బట్టలు మరియు బియ్యం ను పంపిణీ చేశారు. ఈ పుణ్యకార్యాలకి దాతగా DG An.T.V వెంకటలక్ష్మి సహకరించారు.

## వాసవి జాగృతి క్లబ్ బెజవాడ ఆర్యన్స్ సేవా కార్యక్రమాలు




ఫాదర్స్ డే సందర్భంగా కేక్ కటింగ్ చేసి సెలబ్రేషన్స్ నిర్వహించారు. దాత B. గౌరీ శంకర్ అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో DG An. గార్లపాటి కరుణాకర్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





దివ్య సాయి వైష్ణవి మరియు అనుమోలు సతీష్ గారి పుట్టినరోజులు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు స్టూడెంట్ కిట్ ను అందజేశారు. అనంతరం మాతృదేవోభవ వృద్ధాశ్రమం, కోమటి శేష సాయి స్వచ్ఛంద సేవా సంస్థ, ఆనంద నిలయం వృద్ధాశ్రమం మరియు అమ్మ ప్రేమ ఆదరణ సేవా సంస్థ నందు నిత్యవసర సరుకులు అందజేశారు.





క్లబ్ ప్రెసిడెంట్ An. K. సురేష్ కుమార్, సెక్రటరీ,ట్రెజరర్ వారి టీం మరియు క్లబ్ సభ్యులు కలిసి అన్నార్తులకు భోజన ప్యాకెట్లను అందజేశారు. దాత శ్రీ కొల్లిపర శివప్రసాద్ గారు.

## వాసవి జాగృతి క్లబ్ బెజవాడ ఆర్యన్స్ సేవా కార్యక్రమాలు




విజయవాడ రైల్వే స్టేషన్ నందు అన్నార్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ V001J గవర్నర్ An. గోల్డెన్ *VJF P. ప్రభాకరరావు, వైస్ గవర్నర్ An. సిల్వర్ *VJF A.V.S. సాయిబాబు మరియు జాగృతి సభ్యులు పాల్గొన్నారు. దాతలు క్లబ్ సభ్యులు. ఇప్పటివరకు 255 సేవా కార్యక్రమాలు నిర్వహించుకున్నారని తెలియజేశారు.





క్లబ్ ప్రెసిడెంట్ An. K. సురేష్ కుమార్, సెక్రటరీ,ట్రెజరర్ వారి టీం మరియు క్లబ్ సభ్యులు కలిసి అన్నార్తులకు భోజన ప్యాకెట్లను అందజేశారు.



P. కామయ్య గారికి నెలరోజులుకు సరిపడా మందులను అందజేశారు. దాత క్లబ్ వైస్ ప్రెసిడెంట్ & డిస్ట్రిక్ట్ అడిషనల్ ట్రెజరర్ An. ముప్పిరిశెట్టి జవహర్ లాల్.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు రూపొందించి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు


గుప్పెడు బియ్యం


పల్లెకు పోదాం ఛలో ఛలో


విందు వినోదం


స్వచ్ఛభారత్



సహకారి (వడ్డీ లేని రుణాలు)



సామూహిక కళ్యాణమస్తు

## వాసవి జాగృతి క్లబ్ గుడివాడ సేవా కార్యక్రమాలు



వాసవి జాగృతి క్లబ్ గుడివాడ క్లబ్ ప్రెసిడెంట్ An.S.V ప్రసాద్ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలను నాటారు.

వాసవి జాగృతి క్లబ్ గుడివాడ క్లబ్ సభ్యురాలు An. మునగ వాసవి షాపు వద్ద మహిళలకు వస్త్రాలను అందజేశారు. ఇప్పటివరకు 90 సేవా కార్యక్రమాలు నిర్వహించుకున్నారని తెలియజేశారు.




## వాసవి జాగృతి క్లబ్ గుడివాడ నెల వారి గో సేవా కార్యక్రమాలు








వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ An. శేగు వెంకట ప్రసాద్ గో సేవా లో భాగంగా వారు షాపు వద్దకు వచ్చిన గోవులకు కూరగాయలు, అరటిపళ్ళు, ఆకుకూరలు ప్రతిరోజు పెడుతున్నారు.

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్యలక్ష్మి సేవా కార్యక్రమాలు








వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్య లక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. K. రాజ్యలక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి శ్రీ వాసవి అమ్మవారి ఆలయం మరియు సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు ప్రసాదం మరియు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ V001J గవర్నర్ An. గోల్డెన్ *VJF P. ప్రభాకరరావు, ZC An. సిల్వర్ *VJF G. మీనాక్షి మరియు సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. 45 రోజులు నుండి చేసిన సేవా కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఆర్యన్ కు మరియు దాతలకు క్లబ్ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్®

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్యలక్ష్మి సేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్యలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. K. రాజ్యలక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి స్వచ్ఛభారత్ సేవా కార్యక్రమంలో భాగంగా అజిత్ సింగ్ నగర్ నందు శ్రీ సాయిబాబా ఆలయంను శుభ్రపరిచారు.





గో సేవ చేసుకొని, గోషాలకు నెలకు సరిపడా పైకమును అందజేశారు. అనంతరం అరటిపండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ DG An. T. వెంకటలక్ష్మి మరియు సభ్యులు పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్య లక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. K. రాజ్యలక్ష్మి కార్యదర్శి An. V.కనకదుర్గ  గో సేవలో భాగంగా గోగ్రాసం మరియు బెల్లము పెట్టారు.

## వాసవి జాగృతి క్లబ్ అయోధ్య రామయ్య సేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ అయోధ్య రామయ్య క్లబ్ ప్రెసిడెంట్ An. K.V.N. కృష్ణకుమారి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి An.B. శ్రీలక్ష్మి తండ్రి గారు మరియు An. మద్ది పద్మావతి కొడుకు పుట్టినరోజులు సందర్భంగా శివాలయం వద్ద భక్తులకు మరియు బాటసారులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా DG An. సిల్వర్ *VJF S. శ్రీదేవి మరియు సభ్యులు పాల్గొన్నారు.





బాటసారులకు జీరా మజ్జిగ, మసాలా మజ్జిగ, నానబెట్టిన ఎండు ఖర్జూరం, సబ్జా వాటర్ మరియు త్రాగునీటీని పంపిణీ చేశారు. దాతలు M. నాగలక్ష్మి గారు, V. ఉష గారు, M. నాగ రజనీ గారు మరియు S. శ్రీదేవి గారు.



క్లబ్ సెక్రటరీ An. M. నాగలక్ష్మి మరియు సభ్యులు కలిసి అంగన్వాడి పిల్లలకు మామిడిపండు ముక్కలు మరియు కర్బూజా ముక్కలను అందజేశారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## వాసవి జాగృతి క్లబ్ అయోధ్య రామయ్య సేవా కార్యక్రమాలు






క్లబ్ సెక్రటరీ An. M. నాగలక్ష్మి మరియు సభ్యులు కలిసి బాటసారులకు మజ్జిగను పంపిణీ చేశారు. దాత Ch. ఈశ్వర్ దంపతులు. ఈ కార్యక్రమంలో DG An. సిల్వర్ *VJF S. శ్రీదేవి మరియు సభ్యులు పాల్గొన్నారు.





పొన్నూరు సుభాషిని పుట్టినరోజు సందర్భంగా సుందరాకాండ పారాయణం నిర్వహించి సుందరకాండ పారాయణ పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా DG An. సిల్వర్ *VJF S. శ్రీదేవి మరియు సభ్యులు పాల్గొన్నారు.




క్లబ్ సెక్రటరీ An. M. నాగలక్ష్మి మరియు సభ్యులు కలిసి అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగాఇంటి వద్ద ట్యూషన్ పిల్లలకు పర్యావరణ కాలుష్యం వల్ల కలిగే సమస్యల గురించి అవగాహన సదస్సు నిర్వహించి అనంతరం టీ దుకాణం మహిళకు కాగితపు టీ గ్లాసుల కట్టను అందజేశారు.

## వాసవి జాగృతి క్లబ్ అయోధ్య రామయ్య సేవా కార్యక్రమాలు











క్లబ్ ప్రెసిడెంట్ An. K.V.N. కృష్ణకుమారి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి DG An. సిల్వర్ *VJF S. శ్రీదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా అంగన్వాడి స్కూల్లో పిల్లలకు స్టీల్ భోజన ప్లేట్లు, తినుబండారాలు మరియు ఐస్ క్రీమ్స్ ను అందజేశారు. వీరబాబు దేవస్థానంలో పిల్లలు ఆడుకునేందుకు జారుడు బల్లను ఆలయమునకు అందజేశారు. దాత An. సిల్వర్ *VJF S. కళాధర్ శ్రీదేవి. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేషెంట్స్ కి కొబ్బరిబొండాలను అందజేశారు. 2 లైఫ్ మెంబర్స్ ని ఇచ్చిన వారికి 12 గ్రామ్స్ వెండి గిన్నెను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ZC An. 3 *VJF T. నాగలక్ష్మి మరియు DG An. సిల్వర్ *VJF S. శ్రీదేవి మరియు సభ్యులు పాల్గొన్నారు.





## వాసవి జాగృతి క్లబ్ అయోధ్య రామయ్య సేవా కార్యక్రమాలు









క్లబ్ ప్రెసిడెంట్ An. K.V.N. కృష్ణకుమారి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి గీతా మందిరం నందు శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు భోజనం, An. సుహాసిని కి పుట్టినరోజు సందర్భంగా నూతన వస్త్రం సమర్పణ మరియు బాటసారులకు అరటిపండ్లు ను పంపిణీ చేశారు. దాతలు నర్మదా గారు మరియు శ్రీ గరుడాచల వెంకటేశ్వర గానామృత భక్త బృందం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా DG An. సిల్వర్ *VJF S. శ్రీదేవి మరియు సభ్యులు పాల్గొన్నారు.





జ్యేష్ట మాసం నిర్జల ఏకాదశి సందర్భంగా హనుమాన్ చాలీసా, రామనామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలుఅందజేశారు. దాత సంధ్యారాణి గారు. అనంతరం గో సేవ చేశారు.

క్లబ్ ప్రెసిడెంట్ An. K.V.N. కృష్ణకుమారి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి గో సేవ చేశారు.



# వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ®

## వాసవి జాగృతి క్లబ్ అయోధ్య రామయ్య సేవా కార్యక్రమాలు















క్లబ్ ప్రెసిడెంట్ An. K.V.N. కృష్ణకుమారి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి క్లబ్ మంత్లీ మీటింగ్ లో VJF & అభయమస్తు పథకాల గురించి వివరణ, లైఫ్ మెంబర్స్ కి మెంబర్షిప్ కార్డ్స్ అందజేత, మజ్జిగ దాతలను సత్కరించుట, ZC Visits గురించి చర్చించుకోవడం జరిగింది. అనంతరం కళాకారుడికి డోలక్ మాన్ మరియు మహిళకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా DG An. సిల్వర్ *VJF S. శ్రీదేవి మరియు సభ్యులు పాల్గొన్నారు.






# వంటగది మసాలా పెట్టె యొక్క అద్భుతమైన ఔషధ గుణాలు



## వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి సేవా కార్యక్రమాలు






వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. K.నాగ వెంకట లక్ష్మి మరియు సభ్యులు కలిసి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు భోజనాలను ఏర్పాటు చేశారు. దాతలు కొత్తూరు పాండురంగారావు దంపతులు. అనంతరం గో సేవ చేసుకుని 42 వ రోజు బాటసారులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.





44 వ రోజు బాటసారులకు మజ్జిగను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా TDP ప్రతినిధి శ్రీ రేగళ్ల లక్ష్మణరావు గారు మరియు సభ్యులు పాల్గొన్నారు. దాత K. పాండురంగారావు దంపతులు.





45 వ రోజు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం నందు బాటసారులకు మజ్జిగ మరియు పుచ్చకాయ ముక్కలను అందజేశారు. దాత K. కృష్ణ గారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్®

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి సేవా కార్యక్రమాలు





క్లబ్ ప్రెసిడెంట్ An. K.నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులతో కలిసి క్లబ్ మంత్లీ మీటింగ్ నిర్వహించుకుని అనంతరం తంబోలా గేమ్ ను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులకు స్నాక్స్ ను ఏర్పాటు చేశారు.





క్లబ్ ప్రెసిడెంట్ An. K.నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ,ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమం నిర్వహించుకుని, క్లబ్ సభ్యులకు చాక్లెట్స్ ను పంచిపెట్టారు. అనంతరం యోగ ప్రొఫెసర్ D. కనకదుర్గ గారు మరియు అసిస్టెంట్ షర్మిల గారిని సన్మానం చేశారు.




వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి
క్లబ్ ప్రెసిడెంట్ An. K.నాగ వెంకట లక్ష్మి
గో సేవలో భాగంగా గోవులకు దుంపలు
మరియు గ్రాసం పెట్టారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్®

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి సేవా కార్యక్రమాలు






క్లబ్ ప్రెసిడెంట్ An. K. నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి ఏరువాక పౌర్ణమిసందర్భంగా స్వచ్ఛభారత్ సేవా కార్యక్రమంలో భాగంగా శివాలయమును శుభ్రపరిచారు.





శ్రీ గాయత్రీ అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా పొందుగల్లు కృష్ణా నది ఒడ్డున అమ్మవారికి హోమం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వాటర్ ను అందజేశారు. అనంతరం గోమాతకు పూజ చేశారు.





క్లబ్ ప్రెసిడెంట్ An. K.నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి శ్రీ వాసవి అమ్మవారి పూజలు నిర్వహించి భక్తులకు పండ్లను అందజేశారు.

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి సేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ శ్రీలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. A. సుధారాణి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు క్లబ్ సభ్యులు కలిసి అధిక జ్యేష్టమాసం సందర్భంగా సత్యనారాయణపురం శ్రీ వాసవి అమ్మవారి ఆలయం నందు పూలు, పళ్ళు, తీర్థ ప్రసాదాలు మరియు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు.





క్లబ్ ప్రెసిడెంట్ An. A. సుధారాణి అమ్మగారి తిధి సందర్భంగా వరలక్ష్మి ఓల్డ్ ఏజ్ హోమ్ నందు బియ్యము, అరటిపళ్ళు, వస్త్రాలు మరియు నిత్యావసర సరుకులను అందజేశారు. అనంతరం చిన్నపిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లను పంచిపెట్టారు.





అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు ఫాదర్స్ డే సందర్భంగా యోగా కార్యక్రమంలో పాల్గొని అనంతరం మజ్జిగ ప్యాకెట్స్ ను పంపిణీ చేశారు.

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి మజ్జిగ పంపిణీలు









వాసవి జాగృతి క్లబ్ శ్రీలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. A. సుధారాణి మరియు క్లబ్ సభ్యులు కలిసి క్లబ్ ప్రెసిడెంట్ అమ్మమ్మ మరియు తాతయ్య గారి జ్ఞాపకార్థం 36 వ రోజు బాటసారులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ పంపిణీ చేశారు. దాత An. కలికర్ల లింగరాజు మరియు విజయ.





వాసవి జాగృతి క్లబ్ శ్రీలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. A. సుధారాణి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు క్లబ్ సభ్యులు కలిసి గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా వన్ టౌన్ రామాలయం నందు ఒక మహిళకు బియ్యాన్ని అందజేశారు.



# వాసవి జాగృతి ఇంటర్నేషనల్®©

## CLUB SUPPLIES





































VJF Pins




Fridge Magnet & Paper weight

## వివరాలు కావలసిన వారు సంప్రదించగలరు:

Vasavi Jagruti International, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007

Mobile:9281144599, 9281044599

## వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం సేవా కార్యక్రమాలు







వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం క్లబ్ ప్రెసిడెంట్ An. 2 *VJF దారా శ్రీనివాస్ మరియు క్లబ్ సభ్యులు కలిసిపల్స్ పోలియో సందర్భంగా రామాలయంనందు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి క్లబ్ తరఫున ANM ఉద్యోగులకు భోజనంను ఏర్పాటు చేశారు.

## వాసవి జాగృతి క్లబ్ విజయవాడ సేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ విజయవాడ క్లబ్ ప్రెసిడెంట్ An. ఆచంట ప్రదీప్తి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి గో సేవలో భాగంగా గో సేవ చేశారు. అనంతరం బాటసారులకు సుగంధి సబ్జా షోడా, లస్సి మరియు పుచ్చకాయ ముక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ZC An. P. దివ్య మానస మరియు సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ సేవా కార్యక్రమాలు









వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ క్లబ్ ప్రెసిడెంట్ An. K. హేమలత మరియు క్లబ్ సభ్యులు కలిసి 40 వ రోజు బాటసారులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ An. సిల్వర్ *VJF A.V.S సాయిబాబు మరియు డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ మరియు సభ్యులు పాల్గొన్నారు.





క్లబ్ ప్రెసిడెంట్ An. K. హేమలత మరియు క్లబ్ సభ్యులు కలిసి ప్రవీణ్ అమ్మగారి పుట్టినరోజు సందర్భంగా 39 వ రోజు బాటసారులకు మజ్జిగను పంపిణీ చేశారు. దాత ప్రవీణ్ గారు.

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ సేవా కార్యక్రమాలు





క్లబ్ ప్రెసిడెంట్ An. K. హేమలత మరియు క్లబ్ సభ్యులతో కలిసి మంత్లీ మీటింగ్ నిర్వహించుకుని, లక్షయువగళ గీతార్చన పుస్తకాలను అందజేశారు. మహిళకు నూతన వస్త్రమును అందజేశారు. క్లబ్ సభ్యులతో తంబోలా గేమ్ ను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.







క్లబ్ ప్రెసిడెంట్ An. K. హేమలత మరియు క్లబ్ సభ్యులు కలిసి క్లబ్ సభ్యులు సహకారంతో మహిళలకు గోధుమపిండి ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం గో సేవ చేశారు.





క్లబ్ ప్రెసిడెంట్ An. K. హేమలత మరియు క్లబ్ సభ్యుల సహకారంతో ఇంటి వద్ద లలితా పారాయణం నిర్వహించుకున్నారు.

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ సేవా కార్యక్రమాలు





క్లబ్ ప్రెసిడెంట్ An. K. హేమలత మరియు క్లబ్ సభ్యులు కలిసి విజయవాడ పాత గవర్నమెంట్ హాస్పటల్ నందు పిల్లలకు మరియు పెద్దలకు స్ట్రోలర్, ఆడుకునే వస్తువులు, వస్త్రాలు మరియు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ZC An. సిల్వర్ *VJF T. రాధా గుప్తా మరియు జాగృతి సభ్యులు పాల్గొన్నారు. దాత ZC An. T. రాధా గుప్తా.









శ్రీ గాయత్రీ అమ్మవారి పుట్టిన నక్షత్రం సందర్భంగా పొందుగల్లు కృష్ణా నది ఒడ్డున అమ్మవారి హోమంలో పాల్గొన్న భక్తులకు వాటర్ ను అందజేశారు. అనంతరం గోమాతకు పూజ చేశారు.

## మీరు ఈ పోషకాలు తీసుకుంటున్నారా?

మహిళలకు పోషకాల అవసరత ఎక్కువ. మరీ ముఖ్యంగా కొన్ని శరీర జీవక్రియల కోసం కొన్ని కీలక పోషకాల లోపం ఏర్పడకుండా చూసుకోవాలి. అవేంటంటే...

- **ఐరన్:** శక్తి బండాగారమిది. శరీరమంతా ఆక్సిజన్ ప్రసరణకు ఈ పోషకం అవసరం. రోగ నిరోధకశక్తికి దన్నుగా ఉండి, కండరాల పనితీరును క్రమపరిచే ఐరన్ లోపం ఏర్పడకుండా చూసుకోవాలి. ఇందుకోసం ఆకుకూరలు సరిపడా తీసుకుంటూ ఉండాలి.
- **బయోటిన్:** చర్మం, వెంట్రుకలు, గోళ్ల ఆరోగ్యానికి ఈ పోషకం అవసరం. నాడుల పనితీరు మెరుగ్గా ఉండాలన్నా, జీర్ణ వ్యవస్థ, గుండె పనితీరు సక్రమంగా సాగాలన్నా, మెటబాలిజం సమర్థంగా ఉండాలన్నా బయోటిన్ సమృద్ధిగా ఉండే గుడ్లు, చిక్కుళ్లు, నట్స్, సీడ్స్, చిలకడ దుంపలు, మష్రూమ్స్ తింటూ ఉండాలి.
- **మెగ్నీషియం:** గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. భావోద్వేగాలను అదుపులో ఉంచుతుంది. నెలసరి నొప్పులను తగ్గిస్తుంది. కండరాల బలహీనతను తొలగిస్తుంది. కాబట్టి మెగ్నీషియంతో కూడిన అరటిపండ్లు, అవకాడో, పాలకూర, గుమ్మడి విత్తనాలు, సబ్జా గింజలు, బాదం, జీడిపప్పు, సోయా తింటూ ఉండాలి.
- **బి12:** మెదడు సక్రమ పనితీరుకు బి12 అవసరం. నాడీ వ్యవస్థ మెరుగ్గా ఉండాలన్నా, రక్తకణాల సంఖ్య పెరిగి, శక్తి సమకూరాలన్నా బి12 దొరికే , పాల ఉత్పత్తులు సరిపడా తీసుకుంటూ ఉండాలి.
- **క్యాల్షియం:** ఎముకల పటుత్వానికి క్యాల్షియం అవసరం. గుండె, నాడులు, కండరాల పనితీరుకు తోడ్పడే క్యాల్షియం కోసం పాల ఉత్పత్తులు, నువ్వులు తీసుకుంటూ ఉండాలి.
- **విటమిన్ డి:** మెదడు, కండరాలు, ఇమ్యూనిటీలకు విటమిన్ డి అవసరం. ఈ విటమిన్ కోసం గుడ్లు, పాలు, నారింజ రసం, జున్ను, సోయా తీసుకుంటూ ఉండాలి.

## వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ మజ్జిగ పంపిణీలు








వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ క్లబ్ ప్రెసిడెంట్ An. పులికొండ హనుమంతరావు సెక్రటరీ, ట్రెజరర్ మరియు క్లబ్ సభ్యులు కలిసి గత 45 రోజులుగా సుమారు 2000 మంది బాటసారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. చివరిరోజు ప్రసాదంగా పులిహోర, దద్ధోజనం, కేసరిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ V001J గవర్నర్ An. గోల్డెన్ *VJF P. ప్రభాకరరావు, క్యాబినెట్ సెక్రటరీ An. V. ప్రశాంత్ కుమార్, DG An. G. పద్మావతి మరియు జాగృతి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.









## వాసవి జాగృతి క్లబ్ శ్రీ విద్యాలక్ష్మి సేవా కార్యక్రమాలు









వాసవి జాగృతి క్లబ్ శ్రీ విద్యాలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ G. నాగరాజ కుమారి మరియు సభ్యులు కలిసి అమ్మ ప్రేమ ఆదరణ సేవా సంస్థ నందు వృద్ధులకు అల్పాహారమును ఏర్పాటు చేశారు. అనంతరం సంస్థ నిర్వాహకులకు కొంత మొత్తం రుసుమును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ DG An. T. వెంకటలక్ష్మి మరియు సభ్యులు పాల్గొన్నారు. దాత DG An. T. వెంకటలక్ష్మి.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ విద్యాలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ G. నాగరాజ కుమారి మరియు సభ్యులు కలిసి అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలను నాటి అనంతరం మొక్కలను పంపిణీ చేశారు.




వాసవి జాగృతి క్లబ్ శ్రీ విద్యాలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ G. నాగరాజ కుమారి గో సేవలో భాగంగా అమెరికా న్యూ జెర్సీ లోని స్ట్రాబెర్రీలు, తోటకూర మరియు బచ్చలి కూరలను సేకరించి గోవులకి పెట్టారు.

# గుప్పెడు బియ్యం



వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రోగ్రాం గుప్పెడు బియ్యం పథకం. ఈ పథకం ద్వారా సమాజంలో ఉన్న పేదవారికి ఆహారాన్ని అందించాలని సదుద్దేశంతో మన ముందుకు తీసుకువచ్చిన ఒక మంచి పథకం. క్లబ్ లో ఉన్నటువంటి సభ్యులందరూ ఆహారాన్ని తయారు చేసుకునే ప్రక్రియలో భాగంగా అన్నం వండుకోవడానికి బియ్యాన్ని పక్కన పెట్టుకుంటారు. అలా పక్కన పెట్టిన బియ్యం లోంచి మీకు తోచినంత ఒక గుప్పెడు (పిడికెడు) బియ్యాన్ని ఒక క్లాత్ బ్యాగ్ లో పోసి పక్కన పెట్టుకుని, ఇలా ప్రతిరోజు ఆ బ్యాగులో పోసిన బియ్యాన్ని ప్రెసిడెంట్ గారు సూచించిన నెలలో ఒక రోజు ఆ బియ్యాన్ని ఒక వృద్ధాశ్రమానికి గాని, అనాధాశ్రమానికి గాని, ఒక స్కూలుకు కానీ, హాస్టల్ కి గాని, గుడికి గాని అందరి మెంబర్స్ దగ్గర నుండి కలెక్ట్ చేసి ఒకేసారి అందించడం జరుగుతుంది.

ఇలా నెల రోజులు కలెక్ట్ చేసిన బియ్యాన్ని ఇవ్వడం ద్వారా ఆ వృద్ధాశ్రమం, అనాధాశ్రమాల్లో జరిగే అన్నదాన కార్యక్రమంలో క్లబ్బుల్లో ఉన్నటువంటి సభ్యులందరూ పాల్గొన్నట్టుగా జరుగుతుంది. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అన్న పెద్దవారి సూచనలను పాటిస్తూ మనకు సంతృప్తి కలిగే ఈ మహత్తర కార్యక్రమానికి క్లబ్స్ లో ఉన్నటువంటి ప్రతి సభ్యుడు క్లబ్ అధ్యక్షునికి సహకరించి ఈ గుప్పెడు బియ్యం కార్యక్రమంలో పాలుపంచుకోవాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్®

## అన్ని జిల్లాల్లోని క్లబ్స్ యొక్క గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమాలు







వాసవి జాగృతి క్లబ్ బెజవాడ ఆర్యన్స్
క్లబ్ ప్రెసిడెంట్ An. కొల్లిపర సురేష్ కుమార్ మరియు క్లబ్ సభ్యులు An. అడ్డగళ్ల గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ వెంకట సాయి వృద్ధాశ్రమం నందు గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా 15 కేజీల బియ్యంను అందజేశారు.1 టౌన్ కోదండ రామాలయం నందు గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమం నిర్వహించి, శ్రీ వాసవి అమ్మవారికి మరియు అర్చకులకు పట్టు వస్త్రాలు సమర్పించారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ
క్లబ్ ప్రెసిడెంట్ An. K. హేమలత మరియు క్లబ్ సభ్యులు కలిసి గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా 26 కేజీల బియ్యం బస్తాను పాత్రికేయునికి అందచేశారు.

వాసవి జాగృతి క్లబ్ అయోధ్య రామయ్య
క్లబ్ ప్రెసిడెంట్ An. K.V.N. కృష్ణకుమారి మరియు సభ్యులు కలిసి గుప్పుడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా మహిళకు 10 కేజీల బియ్యంను అందజేశారు.
దాత పొన్నూరు సుభాషిని గారు మరియు P. లావణ్య గారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా DG An. సిల్వర్ * VJF S. శ్రీదేవి మరియు సభ్యులు పాల్గొన్నారు.



# అన్ని జిల్లాల్లోని క్లబ్స్ యొక్క గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమాలు




వాసవి జాగృతి క్లబ్ విశాఖపట్నం క్లబ్ ప్రెసిడెంట్ An. గీతిక మరియు సభ్యులు కలిసి అమావాస్య సందర్భంగా గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా NYT షెల్టర్ వాళ్లకి రెండు బియ్యం బస్తాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మన ఇంటర్నేషనల్ సెక్రటరీ An. సిల్వర్ *VJF A. సునీతా దేవి, గవర్నర్ An. B. కమల శ్రీ, జాగృతి సభ్యులు పాల్గొన్నారు.




వాసవి జాగృతి క్లబ్ శ్రీలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. A. సుధారాణి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు క్లబ్ సభ్యులు కలిసి అమావాస్య సందర్భంగా గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా అమ్మ ప్రేమ ఆదరణ వృద్ధాశ్రమంకు బియ్యం, కూరగాయలు, పళ్ళు, నిత్యవసర సరుకులు మరియు వస్త్రాలను అందజేశారు. దాత కిషోర్ గారు దంపతులు.




వాసవి జాగృతి క్లబ్ విశాఖ పరివార్ క్లబ్ ప్రెసిడెంట్ An. A.రాగ దీపిక మరియు సభ్యులు కలిసి అమావాస్య సందర్భంగా గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా మహిళకు26 కేజీల బియ్యం బస్తాను అందజేశారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్®

## అన్ని జిల్లాల్లోని క్లబ్స్ యొక్క గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమాలు






వాసవి జాగృతి క్లబ్స్ నవనంది మరియు నీలకంఠ నంద్యాల ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ V006J వైస్ గవర్నర్ An. M. నాగరాజు అధ్యక్షతన క్లబ్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, ట్రెజరర్లు మరియు సభ్యులు కలిసి అమావాస్య సందర్భంగా గుప్పెడు బియ్యం సేవాకార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్వహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ An.4 *VJF డా. సుంకు చంద్రశేఖర్ గుప్తా పాల్గొన్నారు.




వాసవి జాగృతి క్లబ్ క్షీరారామం క్లబ్ ప్రెసిడెంట్ An. Y.N.V తాయారు, క్లబ్ సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి అమావాస్య సందర్భంగాగుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా మహిళకు బియ్యం మరియు కూరగాయలను అందజేశారు.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్యలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. K. రాజ్యలక్ష్మి మరియు సభ్యులు కలిసి గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా సాయిబాబా గుడి నందు వృద్ధురాలకు బియ్యము, నిత్యవసర సరుకులు, కూరగాయలు మరియు మామిడి పండ్లను అందజేశారు.



## అన్ని జిల్లాల్లోని క్లబ్స్ యొక్క గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమాలు



వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ క్లబ్ ప్రెసిడెంట్ An. పులికొండ హనుమంతరావు సెక్రటరీ, ట్రెజరర్ మరియు క్లబ్ సభ్యులు కలిసి గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా మాతృదేవోభవ ఆశ్రమం నందు క్లబ్ సభ్యుల సహకారంతో బియ్యము, పళ్ళు మరియు నిత్యవసరసరుకులను అందజేశారు.

వాసవి జాగృతి క్లబ్ బేతంచర్ల క్లబ్ ప్రెసిడెంట్ An. మారం విష్ణు మోహన్ మరియు సభ్యులు కలిసి అమావాస్య సందర్భంగా గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా మిస్పా వృద్ధాశ్రమంకు బియ్యం బస్తాను అందజేశారు.





వాసవి జాగృతి క్లబ్ గుడివాడ క్లబ్ ప్రెసిడెంట్ An.S.V ప్రసాద్ మరియుసభ్యులు కలిసి అమావాస్య సందర్భంగా గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా ప్రణవాశ్రమంకు 26 కేజీల బియ్యం బస్తాను అందజేశారు.అనంతరం ఆశ్రమంలో చదువుకునే విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు, చిప్స్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. D.V.N జ్యోతి మరియు సభ్యులు కలిసి అమావాస్య సందర్భంగా గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలోభాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి 26 కేజీల బియ్యం బస్తా, నిత్యావసర సరుకులు మరియు కూరగాయలను అందజేసి, అనంతరం సుమారుగా 150 మంది భక్తులకు అన్నదానం నిర్వహించి పిల్లలకు బిస్కెట్లు చాక్లెట్లను పంపిణీ చేశారు.



## వాసవి జాగృతి క్లబ్ తుని సేవా కార్యక్రమాలు







వాసవి జాగృతి క్లబ్ తుని క్లబ్ ప్రెసిడెంట్ An. పచ్చిగోళ్ళ వెంకటేష్ మరియు క్లబ్ సభ్యులు కలిసి గత 24 రోజులుగా బాటసారులకు మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ V008J గవర్నర్ An. N. రాజారావు మరియు సభ్యులు పాల్గొన్నారు.







## వాసవి జాగృతి క్లబ్ తుని సేవా కార్యక్రమాలు







వాసవి జాగృతి క్లబ్ తుని ఒకరికి అత్యవసరంగా బ్లడ్ అవసరం కాగా క్లబ్ ప్రెసిడెంట్ An.పచ్చిగోళ్ళ వెంకటేష్ మరియు డిస్ట్రిక్ట్ V008J వైస్ గవర్నర్ An.గొల్లపూడి వాసు దగ్గరుండి ఏర్పాటు చేశారు.



వాసవి జాగృతి క్లబ్ తుని క్లబ్ మెంబర్ An. బాల నగేష్ ద్వారా O- బ్లడ్ అవసరమైనందున రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ An. పచ్చిగోళ్ళ వెంకటేష్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



వాసవి జాగృతి క్లబ్ తుని మహిళకు అత్యవసరంగా బ్లడ్ అవసరం కాగా క్లబ్ సభ్యుడు డోనర్ అయినటువంటి An. కొప్పర్తి సుమంత్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ An. పచ్చిగోళ్ళ వెంకటేష్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి జాగృతి క్లబ్ హేలాపురి సేవా కార్యక్రమాలు



వాసవి జాగృతి క్లబ్ హేలాపురి క్లబ్ ప్రెసిడెంట్ An. మాడ ఆశాజ్యోతి, డిస్ట్రిక్ట్ V002J క్యాబినెట్ సెక్రటరీ An. 2 *VJF G. మాధవి మరియు జాగృతి సభ్యులు కలిసి క్లబ్ తరపున మహిళలకు వస్త్రాలను అందజేశారు.

వాసవి జాగృతి క్లబ్ హేలాపురి క్లబ్ ప్రెసిడెంట్ An. మాడ ఆశాజ్యోతి, డిస్ట్రిక్ట్ V002J క్యాబినెట్ సెక్రటరీ An. 2 *VJF G. మాధవి మరియు జాగృతి సభ్యులు కలిసి క్లబ్ తరపున మహిళకు జత నూతన వస్త్రాలు మరియు కొంత మొత్తం నగదును అందజేశారు.





వాసవి జాగృతి క్లబ్ హేలాపురి క్లబ్ తరపున దాతల సహకారంతో డిస్ట్రిక్ట్ V002J క్యాబినెట్ సెక్రటరీ An. 2 *VJF G. మాధవి గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా ఒక వ్యక్తికి 10 కేజీల బియ్యాన్ని అందజేశారు.

వాసవి జాగృతి క్లబ్ హేలాపురి క్లబ్ తరపున డిస్ట్రిక్ట్ V002J క్యాబినెట్ సెక్రటరీ An. 2 *VJF G. మాధవి పల్స్ పోలియో సందర్భంగా సాయిబాబా గుడి నందు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బందికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.



## వాసవి జాగృతి క్లబ్ భాగ్యనగర్ వనిత అన్నపూర్ణ సేవా కార్యక్రమాలు








వాసవి జాగృతి క్లబ్ భాగ్యనగర్ వనిత అన్నపూర్ణ క్లబ్ ప్రెసిడెంట్ An. GNL అన్నపూర్ణ, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి గో సేవ చేసి, అనంతరం సేవలో పాల్గొన్న జాగృతి సభ్యులకు లక్కీ డిప్ లో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు.

## వాసవి జాగృతి క్లబ్ క్షీరారామం సేవా కార్యక్రమాలు







వాసవి జాగృతి క్లబ్ క్షీరారామం క్లబ్ ప్రెసిడెంట్ An. Y.N.V తాయారు, క్లబ్ సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమం నిర్వహించుకుని, అనంతరం శ్రీ జవ్వాజి కళ్యాణ్ గారిని సన్మానించారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

Vasavi Jagruti International
JET
Jagruti Enhancement Training

STAR

మగువ
ఓ మగువ

Little Champs

RECORD BOOK

జాగృతి
జవాన్

VOICE
(Effective Public Speaking Training Workshop)

వాసవి జాగృతి
జయభేరి
ఐకాన్-2025

వాసవి జాగృతి ఇంటర్నేషనల్
సహకారి

Vasavi Vyapara Vikas

వాసవి జాగృతి ఇంటర్నేషనల్
బంధం అనుబంధం

VAGDEVI
By Vasavi Jagruti International

VASAVI JAGRUTI INTERNATIONAL
ABHAYAMASTU
PROTECTING ARYAN FAMILIES

CLTS
Club Leaders Training Seminar






వ్యాపారస్తుల దినోత్సవం
జూలై 14
వాసవి జాగృతి ఇంటర్నేషనల్

విజయభేరి
ఐకాన్2026







వాసవి జాగృతి ఇంటర్నేషనల్
వేస్ట్ టు బెస్ట్
"మనకు వృధా... మరొకరికి అవసరం"

## వాసవి జాగృతి క్లబ్ గిద్దలూరు మిత్రమండలి సేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు క్లబ్ ప్రెసిడెంట్ An. N. వంశీకృష్ణ, ZC An.VJF* S. హరికృష్ణ మరియు సభ్యులు కలిసి గిద్దలూరు కాశీనాయన ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమంలో భక్తులకు లడ్డు, అరటిపళ్ళు మరియు పాయసం ప్రసాద వితరణ చేశారు.






క్లబ్ ప్రెసిడెంట్ An. N. వంశీకృష్ణ, ZC An.VJF* S. హరికృష్ణ మరియు సభ్యులు కలిసి డిస్ట్రిక్ట్ V001J గవర్నర్ An. గోల్డెన్ *VJF P. ప్రభాకరరావు పుట్టినరోజు సందర్భంగా గిద్దలూరు నల్లబండ బజార్ నందు 20 మందికి 20 లీటర్ల నీళ్లను కాయిన్స్ వేసి ఉచితంగా నీళ్లను పంపిణీ చేశారు. దాత ఐసీసీ ఆఫీసర్ An. బాదం వెంకటేశ్వర్లు.





గిద్దలూరు లోని పలు వ్యాపారస్తుల వారికి రూ.5/- నాణెములను ప్యాకెట్ రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ZC An. VJF* S. హరికృష్ణ పాల్గొన్నారు.

## వాసవి జాగృతి క్లబ్ గిద్దలూరు మిత్రమండలి సేవా కార్యక్రమాలు





క్లబ్ ప్రెసిడెంట్ An. N. వంశీకృష్ణ, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పాతాళ నాగేశ్వరరావుస్వామి ఆలయం నందు యోగా కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీసీ ఆఫీసర్స్ An. B. వెంకటేశ్వర్లు, S. చెంచయ్య, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ మరియు జాగృతి సభ్యులు పాల్గొన్నారు.








వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు క్లబ్ ప్రెసిడెంట్ An. N. వంశీకృష్ణ మరియు ZC An. VJF* S.హరికృష్ణ కలిసి గో సేవలో భాగంగా గోవులకు కూరగాయలు మరియు బెల్లం పెట్టారు.







వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు క్లబ్ ప్రెసిడెంట్ An. N. వంశీకృష్ణ మహిళలకు నూతన వస్త్రములను అందజేశారు.

## వాసవి జాగృతి క్లబ్ గిద్దలూరు మిత్రమండలి సేవా కార్యక్రమాలు




VJC మిత్రమండలి గిద్దలూరు మరియు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ An. N. వంశీకృష్ణ, ZC An.VJF* S. హరికృష్ణ మరియు సభ్యులు కలిసి ఏరువాక పౌర్ణమి కార్యక్రమం లో పాల్గొని మహిళలకు దోసెడు ఒడ్లు మరియు పసుపు కుంకుమ మరియు వస్త్రాలను అందజేశారు.





క్లబ్ ప్రెసిడెంట్ An. N. వంశీకృష్ణ మరియు ZC An. VJF* S.హరికృష్ణ కలిసి గిద్దలూరు సాయిబాబా గుడి నందు బాటసారులకు మరియు పిల్లలకు జీరా డ్రింక్స్ ను అందజేశారు. దాత IPC An. పెండ్యాల కిరణ్ కుమార్.






గిద్దలూరు నల్లబండ బజార్ నందు 20 మందికి 20 లీటర్ల నీళ్లను కాయిన్స్ వేసి ఉచితంగా నీళ్లను పంపిణీ చేశారు.దాత ఐసీసీ ఆఫీసర్ An. బాదం వెంకటేశ్వర్లు.

## వాసవి జాగృతి క్లబ్ గిద్దలూరు మిత్రమండలి సేవా కార్యక్రమాలు





క్లబ్ ప్రెసిడెంట్ An. N. వంశీకృష్ణ, ZC An.VJF* S. హరికృష్ణ మరియు సభ్యులు కలిసి గిద్దలూరు ఆంజనేయ స్వామి ఆలయం నందు అన్నార్తులకు ఇడ్లీలు మరియు అరటిపళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీసీ ఆఫీసర్ An. బాదం వెంకటేశ్వర్లు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## ఇంట్లో ప్లేస్ సరిపోవట్లేదా...

- ఒక్కోసారి ఇంట్లో అలమరాలు, టేబుల్స్ పూర్తిగా వస్తువులతో నిండిపోతుంటాయి. దీనివల్ల ఇంటి అందం దెబ్బతినడమే కాదు కొత్త వాటిని సర్దడానికి చోటుండదు. అలాకాకుండా ఇంట్లో ప్లేస్ కలిసి వచ్చేందుకు పాటించాల్సిన జాగ్రత్తలేంటో చూద్దాం...
- ఇంట్లో వాడని, పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను తొలగించాలి. పాతవైనప్పటికీ అరల్లో దాచిన టీవీ, ఫ్యాన్లు, కూలర్లు, మొబైల్స్, ఛార్జర్లు, బల్బులు, ఇతర గాడ్జెట్లను తీసేయాలి. అప్పుడు చాలా ప్లేస్ కనిపిస్తుంది.
- ఏళ్ల తరబడి వేసుకోని డ్రెస్లు, చీరలను అవసరమైనవారికి ఇచ్చేయాలి. అలాగే పిల్లలకు పొట్టయిన దుస్తులను ఎప్పటికప్పుడు తీసేస్తుండాలి. దీంతో బీరువాలో చాలా ప్లేస్ ఉంటుంది.
- గడువు ముగిసిన మందుల సీసాలు, ట్యాబ్లెట్ షీట్లు, అవసరం లేని ప్రిస్కిప్షన్ కాగితాలు, లాంటివాటిని తొలగించాలి.
- వంటగదిలో వాడని పాత గిన్నెలు, కంచాలు, పగిలిన పింగాణీ సామాన్లను తీసివేయాలి. అవసరానికి మించి ఉన్న స్టీలు సామాన్లను పెద్ద అట్టపెట్టెల్లో ఉంచి అటకమీద సర్దుకోవాలి. ప్లాస్టిక్ డబ్బాలు, రకరకాల గిఫ్ట్ ఐటెమ్స్, ఇతర సామాన్లను అవసరమైనవారికి ఇచ్చేయాలి.
- పాత పేపర్లు, చదవని పుస్తకాలు, పిల్లల నోట్బుక్స్, వాడని బ్యాగ్స్ కూడా ఎప్పటికప్పుడు తీసేస్తూ ఉండాలి. ఇలాంటివి ఇంటిని అస్తవ్యస్తంగా మార్చేస్తుంటాయి.
- పాడైన ఆట బొమ్మలు, పిల్లలు ఆడుకోకుండా వదిలేసిన పాత బొమ్మలు, సగం వాడిన క్రేయాన్స్, రంగుల సీసాలు, పూర్తిచేసిన డ్రాయింగ్ బుక్స్ లాంటివాటిని కూడా తొలగించాలి.
- చాలాకాలంగా వేసుకోని చెప్పులు, షూస్, సాక్స్ లను తీసేయాలి. ఆరిపోయిన షూ పాలిష్ డబ్బాలు, పాత బ్రష్ లను కూడా తొలగించాలి.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్®



వాసవి వ్యాపార వికాస్




ట్రైనింగ్స్ & కౌన్సెలింగ్



















జాగృతి
జవాన్

# STATUES



## విగ్రహాలు కావలసిన వారు సంప్రదించగలరు:

Vasavi Jagruti International, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007

Mobile:9281144599, 9281044599

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర



**ఓం: కళ్యాణ గుణ సంపన్న కరుణారస వాహినీం|**
**గౌరీ కాత్యాయనీం వందే కన్యకా పరమేశ్వరీం||**

భజే శ్రీ వాసవి దేవి బ్రహ్మ విష్ణు శివాత్మికం. పరాశక్తిం, జగద్ధాత్రియం కన్యకా పరమేశ్వరి నమస్తే వాసవి దేవి, నమస్తే విశ్వ పావని, పరాశక్తీం, నమస్తే ప్రసంభత్యే, శ్రీ మాత్రే నమో నమః

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పురాణ గాథ విన్నవారికి, చదివిన వారికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌఖ్యాలు లభిస్తాయి. వైశ్యుల ఆరాధ్య దైవంగా వెలుగొందిన శ్రీ వాసవి అమ్మవారి యొక్క జీవిత చరిత్ర ఒక పురాణ గాథే కాదు కుల గౌరవాన్ని కాపాడటానికి అగ్ని ప్రవేశం చేసి, విశ్వరూపం చూపి, తనను మోహించిన రాజు తన శాపంతో తల పగిలి చనిపోయేటట్లు చేసిన మహిమ ప్రధాయిని.



భారతావనిలోని నైమిశారణ్యంలో మునులు యాగాలు చేస్తుండగా ఒక రోజు తపోసంపన్నుడైన శౌనిక మహర్షి అక్కడకు విచ్చేశారు. శౌనిక మహర్షి రాకకు మునులు ఆనందపడి వారిని సగౌరవంగా పూజించి వారిని ఈ విధంగా అడిగారు "ఓ మునీశ్వరా తమ చక్కని వాక్కులతో అష్టాదశ పురాణాలు గురించి తెలుసుకొని పుణ్యాలమైతిమి. ఇపుడు వైశ్య ధర్మాలను, వారీ జన్మ వృత్తాంతాలను తెలుసుకోవాలనుకుంటున్నాము. కావున మాకు మీరు తెలియజేయమని" కోరారు. మునుల ప్రార్థనను మన్నించి సౌనిక మహర్షి ఇలా చెప్పసాగారు.

"ఓ బ్రహ్మకుమారులారా , మీరు శివానుగ్రహంతో, స్నేహ సంపత్తితో భూలోకంలో చిరకాలం వర్ధిల్లండి" అని దీవించారు. బ్రహ్మదేవుని కోరికపై భూమిని చేరిన వైశ్య పుత్రులు నిరహంకారులై, నిశ్చల హృదయులై, శివ సాన్నిత్యం కోరి ప్రకృతిని తలుచుకొని శివుని ప్రసన్నం గావించుకున్నారు. ఆ వైశ్య పుత్రులు కోరినట్లుగానే శివుడు వారిని వెంట తీసుకుని కైలాసాన్ని ప్రవేశించారు. కైలాస వాసులై, నిష్ఠాగరిష్టులై శివ పూజలో వెలుగొందుతున్న సమయాన ఒక విచిత్ర సంఘటన జరిగింది. కైలాసంలో నివసిస్తున్న వైశ్య మునులలో శంభుశ్రేష్ఠి అనే వైశ్య రత్నానికిమణివలే వెలిగే ఒక పుత్రిక కలదు.

ఆమె పేరు దేవకీ. అందాల ఆ కన్యకామణి గుణము, అందము, భక్తి అన్నింటిలో సాటిలేనిదిగా అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఒకనాడు శివసేవకై దేవకి బయలుదేరగా మార్గమధ్యంలో చిత్రకంఠుడు అనే గంధర్వుడు ఆమె అందాన్ని చూచి ఆ కన్యను పెండ్లాడతానని ఆమె తండ్రి శంభుశ్రేష్టిని కోరాడు. మద్యంతరుడు ఎంత గొప్పవాడైననూ కన్యను ఇచ్చుట పాపము. గంధర్వుడవైన నీతో వైశ్య పుత్రికకు కళ్యాణమా! కోరతగదు నీ ఉద్దేశ్యం మార్చుకోమని పలికాడు.శంభుశ్రేష్ఠి మాటలు ఆ గంధర్వునకు ఆగ్రహం కలిగించాయి. అంతట యుక్తాయుక్తాలు మరిచి నా కోరిక మన్నించక విరహాగ్నిలో నన్ను మ్రగునట్లుగా చేసిన మీరు భూలోక వాసులు అగుదురు గాక అంటూ వారిని శపించాడు. ఆ శాపం విన్నా శంభుశ్రేష్ఠి కామాంధుడవై ఆలోచనరహితుడవై శపించిన నీవు భూలోకంలో జన్మించి మా కుల కన్యను గాంచి విరహాగ్నిని పొంది ఆమె శాపంతో తల పగిలి చనిపోదువుగాక అని చిత్రకంఠుడు శపించాడు.

అనంతరం కైలాసంలో పరమశివుడు పార్వతిని పెండ్లాడి వేడుకలు చేసుకుంటూ ఉండగా దేవతలు,



సభకు విచ్చేసిన ప్రముఖులు అందరూ అమూల్యమైన కానుకలు తేగా, భూలోక వాసులు మాత్రం ఏమీ తీసుకురాలేదు. దానికి కారణం తెలుపమని పరమేశ్వరుడు కుబేరుని ప్రశ్నించగా అప్పుడు కుబేరుడు పరమేశ్వరా తారకాసురుని ఉపద్రవం వలన భూలోక వాసులు కష్టాల్లో ఉన్నారు. ముఖ్యంగా వాణిజ్యం వృత్తిగా గల వైశ్యపుంగవులు తపస్సు చేసి మీ కృపచే కైలాసం చేరుకోవడం వలన భూలోకంలో వాణిజ్యాలు పుణ్యకార్యాలు తగ్గి నిరుపేదలై ఉన్నారు అని చెప్పాడు. అపుడు దేవ దేవుడు పార్వతీదేవి ఆలోచించి వైశ్య పుంగవులు తిరిగి భూలోకంలో నివసించే ఏర్పాటు చేయమని కుబేరుని కోరారు. వెంటనే పరమశివుడు వైశ్య ప్రముఖులను పిలిపించి ఓ వైశ్య ప్రముఖులారా భూలోకంలో అష్టైశ్వర్యాలు దేశ సౌభాగ్యాలు శోభిల్లటానికి మీరు తిరిగి భూలోకానికి వెళ్ళవలసి ఉన్నదని చెప్పారు అంత శివుని ఆనతి విన్నా ఆ వైశ్య పుంగవులు పరమేశ్వర మేము చేసిన పాపము ఏమిటి? నీ పాద సేవకై కైలాసాన్ని చేరిన మమ్మల్ని వెళ్లిపొమ్మని ఆజ్ఞాపించుట ఏలా? మమ్మల్ని కరుణించండి అంటూ ప్రార్థించారు.

అప్పుడు ఆ పరమేశ్వరుడు మీరు పెనుగొండలో 714 గోత్రముల గల వైశ్యులుగా అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, సిరిసంపదలతో వెలుగొందునట్టుగా, మరో కైలాసమా అన్నట్టుగా పట్టణాన్ని ఏర్పరిచి అక్కడ నివసించి ధన్యులుకండి అని దీవించారు. అలా పెనుగొండలో వైశ్యులు 714 గోత్రాలతో ఆనందంగా ఉన్న సమయంలో పెండ్లి కుల గోత్రంలో జన్మించిన సకల గుణ సంపన్నుడైనట్టి కుసుమశ్రేష్ఠి, ఆయన భార్య పతివ్రత శిరోమణియగు కుసుమాంబ దంపతులు సంతానములేక చింతిస్తూ ఉన్నారు.





ఒకరోజు ఆ దంపతులు వారి కుల గురువైన భాస్కరాచార్యులు వారిని వారి ఇంటికి ఆహ్వానించి సగౌరవంగా ఆదరించి, పూజించి వారికి సంతానం కలిగే మార్గం చూపమని ప్రార్థించారు. అంత భాస్కరాచార్యులు వారితో మీరు విచారించవలసిన పని లేదు. సాక్షాత్తు ఆ జగదీశ్వరి మీ ఇంట జన్మనిస్తుంది కాని శ్రీమన్నరాయణుని పుత్రునిగా పొందడానికి దశరథ మహారాజు పుత్రి కామేష్టి యాగం చేశారు. కావున మీరు కూడా అట్టి యాగం చేసిన మీ కోరిక ఫలిస్తుంది అని చెప్పారు. భాస్కరాచార్యులు తెలిపినట్లుగా కుసుమశ్రేష్ఠి తన భార్య కుసుమాంబతో కలిసి ఒక సుముహూర్తాన పుత్రకామేష్టి యాగాన్ని చేశారు. వారి భక్తి శ్రద్ధలకు ముగ్ధుడై అగ్ని దేవుడు ప్రత్యక్షమై వారికి సంతాన ప్రాప్తికై పాయసం ఇచ్చారు. పాయసం తీసుకున్న దంపతులకు క్రీస్తు పూర్వం 2617 సంవత్సరం వైశాఖ మాసం మాఘశుద్ధ దశిమి శుక్రవారం పునర్వసు నక్షత్రాన వారికి ఒక పుత్రిక, ఒక పుత్రుడు జన్మించారు. సర్వహాభరణ భూషితయే, కోటి కాంతుల ప్రకాశంతో వెలుగొందుతున్న ఆ పుత్రికను చూసి వారు జన్మజాతక చక్రాన్ని, జన్మ నక్షత్రాన్ని చూసి బాలునకి విరుపాక్ష శ్రేష్ఠి అని, బాలికకు వాసవాంబి అని పేరు పెట్టారు. వాసవి ముద్దుల గుమ్మగా అందచందాల యువరాణిగా చూపులకు కనులుపర్వంగా ఎదిగింది.

కుసుమ శ్రేష్ఠి వాసవాంబికకు వివాహం చేయాలని తగిన వరునికై వెతుకుతున్న సమయంలో ఒకనాడు మహేంద్రవరం రాజధానిగా పాలిస్తున్న చంద్రవంశపు రాజైన విష్ణువర్ధనుడు దిగ్విజయాత్రను సాగించి తిరుగు ప్రయాణంలో పెనుగొండ సమీపంలో ఉన్న ఒక ఉద్యానవనంలో బస చేశాడు. ద్వితీయ స్వర్గంలో కనిపిస్తున్న ఆ పట్టణం గురించి విని చూడవలెనని ఆత్రుత పడ్డాడు. అది తెలుసుకున్న పెనుగొండలో ప్రముఖులైన వైశ్యులు రాజుకు అమూల్యమైన బహుమతులు ఇచ్చి తమ పట్టణాన్ని దర్శించి, తమ ఆతిథ్యాన్ని స్వీకరించమని కోరారు.



మహారాజు విష్ణువర్ధనుడు ఆనందంతో తన పరివారంతో బయలుదేరి మొదట నగరేశ్వర స్వామిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి నగర దర్శనానికి సాగారు. విష్ణువర్ధన మహారాజును చూడాలని ప్రజలు వీధుల యందు బారులు తీరి నిలబడి ఉన్నారు. క్రమంగా రాజుగారు కుసుమ శ్రేష్ఠి నివసించే వీధిలోనికి ప్రవేశించారు.

ఆ సాయం సమయంలో వాసవాంబ నగరేశ్వర స్వామి దర్శనానికి చెలికత్తెలతో దేవాలయానికి బయలుదేరింది. అపురూప లావణ్య సౌందర్యంతో మెరుపుతీగల సాగిన ఆ కన్యక రూపం విష్ణువర్ధనుడుని సమ్మోహితుడను చేసింది. అప్సరసల అందాన్ని తలదన్నే ఆ మంగళస్వరూపిణి ఎవరు వివాహితయా.. లేక కన్యక అంటూ అక్కడ ఉన్న వైశ్య పుత్రులను అడిగాడు. రాజు గారి ఆంతర్యం కనుక్కొని కొంచెం భయంతో సమాధానం తెలుపుతూ ఆమె సాక్షాత్తు ఆ జగదీశ్వరి వర పుత్రిక వాసవి అంటూ ఆ కన్యక జన్మవృత్తాంతం తెలియజేశారు.

విష్ణువర్ధనుని హృదయ పలకంపై ఆమె రూపం చెదరడం లేదు ఆమెను మోహించిన వాడై ఆ కన్యను పొందాలని నిశ్చయంతో ఉన్నాడు రాజు గారి అభీష్టాన్ని గమనించిన వారి మంత్రి విజయసింహుడు వియ్యంతోనైనా, కయ్యంతో నైనా సరే మహారాజా ఆ కన్యతో మీకు పెండ్లి ఏర్పాట్లు కావిస్తానని పలికాడు. మరునాడు కుసుమశ్రేష్టిని పిలిపించి రాజు గారి కోరికను వినిపించాడు. అపుడు మా వారి సమ్మతం కన్యక అంగీకారం తెలుసుకొని మీకు తెలియచేస్తానని బదులు పలికాడు.



అదేవిధంగా కుసుమ శ్రేష్ఠి తన బంధువులను ప్రముఖులలో సమావేశపరిచి కర్తవ్యం తెలియచేయమని అడిగాడు వారిలో కొంతమంది మహారాజు అల్లుడుగా దొరకడం అదృష్టమని అంటే విజ్ఞులైన మరి కొందరు రాజు గారి కోరిక తగదని అన్యకులస్తుడు ఎంత గొప్పవాడైన కన్యకను ఇచ్చుట మంచిది కాదని తీర్మానించారు. కానీ సైన్య సమేతంగా రాజు నుండి ప్రమాదం ఎదుర్కొనడానికి ఉపాయం ఆలోచించి త్వరలో మా యొక్క అభిప్రాయాన్ని తెలియచేస్తామని తెలిపారు. విష్ణువర్ధన మహారాజు రాజధానికి చేరుకున్న మరునాడు వైశ్యులందరూ వారి కుల గురువైన భాస్కరాచార్యులను కలిసి వారి సలహా మేరకు ఒక మహాసభ జరుపుకొని పరిస్థితిని చర్చించుకున్నారు. 612 గోత్రికులు రాజు కోరికను మన్నించిన పర్లేదు అని అన్నారు. కాని 102 గోత్రికులు వర్ణ సంకరణానికి ఒప్పుకోలేదు. ధర్మాన్ని కాపాడుకోవడానికి రాజు గారికి కన్యను ఇవ్వడం కుదరదని భాస్కరాచార్యులు రాజుగారికి రాయభారం పంపారు. కామమనస్కుడై, వికల హృదయుడై ఉన్న రాజు ఏది ఏమైననూ కన్యక నా భార్య కావలసినదే నా కోరికను ఆపడం మీ వల్ల కాదు అని బెదిరించారు. రాజు గారి నుండి రాబోయే ఆపదకు భయపడి 612 గోత్రాల వారు కన్యకను రాజుగారికి ఇచ్చి వివాహం చేసి ప్రాణాలు కాపాడుకుందాం అని పలికారు. అప్పుడు భాస్కరాచార్యులవారు వాసవి కన్యక జన్మ వృత్తాంతము తెలిపి, కుల ధర్మాన్ని నిలబెట్టడానికై వాసవితో పాటు మీరు కూడా అగ్ని ప్రవేశం చేయాలని కోరారు.



వారు వాసవిని అభిప్రాయం కోరగా మూర్ఖుడైన, కామ మోహితుడైన మహారాజు కోరికను మన్నించను, పెద్దలు అనుమతిస్తే అగ్ని ప్రవేశం చేస్తానని పలుకుచూ, అగ్ని ప్రవేశానికి జంకుతున్న 612 గోత్రాలవారిని ఊరు విడిచి వెళ్ళమని ఆజ్ఞాపించింది. నాతోపాటు అగ్ని ప్రవేశం చేస్తున్న ఈ 102 గోత్రాల వారు మోక్షం పొందుతారని కూడా పలికింది. దుఃఖ భారంతో ఉన్న వారికి తన విశ్వరూపం దర్శింప చేసింది. ఎన్నో బోధనలు చేసింది. ఏడు పగళ్ళు, ఏడు రాత్రులు తన దివ్య దర్శనంతో పాటు ఉపదేశాలను బోధించింది. ఆపై 103 అగ్ని గుండాల సిద్ధం చేయబడ్డాయి. కడసారిగా అందరూ నగరేశ్వర స్వామిని ప్రార్థించుకున్నారు. వాసవి అగ్ని ప్రవేశం చేయబోతూ ఎవరి మూలంగా ఈ 102 గోత్రాల వారు నాతో అగ్నికి ఆహుతి అవుతున్నారో ఆ మూలకారకుడు ఈ వార్త వెన్నంటేనే తల పగిలి చనిపోవు గాక అని శపించింది.





అంతేకాక ఈ 102 గోత్రాలు వారు ఆర్యవైశ్యులై సిరిసంపదలతో తులతూగుతూ వర్ధిల్లుతూ చరితార్థులవుతారని దీవెనలు ఇచ్చింది. కన్నులు కన్నీరు నిండుగా ధర్మ రక్షణార్థియై క్రీస్తుపూర్వం 2628వ సంవత్సరం మాఘశుద్ధ విదయ నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అగ్నిగుండంలో ప్రవేశించింది. ఆ సమయంలో శంకరుడు ప్రత్యక్షమై ఆమెను తన తొడపై కూర్చుండబెట్టుకొని అగ్నిగుండం మధ్యలో ప్రకాశిస్తూ కనిపించారు. కన్యగా నిలిచి ధర్మసంస్థాపనార్థం అగ్ని దీప్తియే వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి చరిత్ర పుణ్యప్రదమైనది.





**వ్యాసకర్త:**
An. VJF* తిరివీధి వరలక్ష్మి
VJI ఫస్ట్ లేడి